ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలో కొనసాగుతున్న ఘర్షణలు, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తలపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి.

2. ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించడం జాతీయ భద్రతకు అత్యంత అవసరమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా స్పష్టం చేశారు.

3. ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్, ఇతర పథకాల ద్వారా వచ్చే నిధుల ప్రవాహం బలంగా ఉందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు.

4. ఛత్తీస్‌గఢ్‌లో నిర్మించిన 1.85 కిలోమీటర్ల పొడవైన స్టీల్ స్లాగ్ రోడ్డు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది.

----------------------------

**PM BRICS ADDRESS**

ప్రపంచంలో కొనసాగుతున్న ఘర్షణలు, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తలపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు-2026 మొదటి రోజున 'న్యూఢిల్లీ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. సుస్థిరాభివృద్ధి, పేదరికం, ఆకలి నిర్మూలన, వాతావరణ మార్పులు వంటి అంశాలపై అన్ని దేశాల అభిప్రాయాలను గౌరవిస్తూ బహుళపక్ష విధానంతో ముందుకు సాగాలని నిర్ణయించాయి.ముగింపు ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ..

న్యూఢిల్లీ డిక్లరేషన్ సభ్య దేశాల ఉమ్మడి సంకల్పానికి స్పష్టమైన దిశానిర్దేశం చేసిందని, ఈ తీర్మానాలను ఆచరణలోకి తేవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**S/B: Narendra Modi**

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై బ్రిక్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, శాంతి స్థాపనకు దౌత్యపరమైన చర్చలు జరపాలని పిలుపునిచ్చింది. గాజాలో తక్షణ కాల్పుల విరమణతో పాటు అడ్డంకులు లేని మానవతా సాయం అందించాలని, పాలస్తీనా హక్కులకు మద్దతు ఇస్తున్నట్లు పునరుద్ఘాటించింది. అలాగే, గతేడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్రిక్స్ నాయకులు.. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా అణచివేయాలని స్పష్టం చేశారు. అంతకముందు బ్రిక్స్ సదస్సు ప్రారంభ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. రాబోయే 20 ఏళ్ల కోసం నూతన ప్రణాళికతో ముందుకెళ్లాలని, నావికుల అత్యవసర సహాయం కోసం ప్రత్యేక నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలను ఎంతమాత్రం ఆలస్యం చేయలేమని, 'గ్లోబల్ సౌత్' దేశాలకు నిర్ణయాధికారంలో సరైన ప్రాతినిధ్యం దక్కాలన్నారు.

**S/B: Narendra Modi**

**NSD**

----------------------------

**AP-HEALTH SECURITY**

ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించడం జాతీయ భద్రతకు అత్యంత అవసరమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పది క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, పన్నెండు సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఆయన ప్రారంభించారు. ఈ నూతన వసతులు, అత్యవసర వైద్య సంరక్షణ అందించడంలోనూ, వ్యాధి సంకేతాలను ముందస్తుగా గుర్తించడంలోనూ రాష్ట్ర సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా నడ్డా పేర్కొన్నారు. సాధారణ వైద్య

సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, అత్యవసర ఆరోగ్య పరిస్థితులను ఎదుర్కొనే మౌలిక వసతుల అవసరాన్ని కోవిడ్-19 మహమ్మారి గుర్తుచేసిందని అన్నారు.
ఈ లక్ష్యంతోనే 'ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్'ను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 631 క్రిటికల్ కేర్ బ్లాక్‌లను, మంజూరు చేసినట్లు వెల్లడించారు.

**S/B – JP NADDA**

**NSD**

----------------------------

**KAZAKH PREZ ARRIVAL**

యూరేషియన్ ఎకనామిక్ యూనియన్ అధ్యక్షులు,కజకిస్తాన్ అధ్యక్షుడు కాసిమ్-జోమార్ట్ తోకాయెవ్, బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విద్యారంగ సహాయ మంత్రి సుకాంత మజుందార్ స్వాగతం పలికారు. బలమైన సాంస్కృతిక, ప్రజా సంబంధాల పునాదిగా భారత్, కజకిస్తాన్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోంది.

**NSD**

----------------------------

**RBI GOVERNOR- INTERVIEW**

ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్, ఇతర పథకాల ద్వారా వచ్చే నిధుల ప్రవాహం 'చాలా బలంగా' ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ముఖాముఖీ కార్యక్రమంలో ఆర్‌బీఐ గవర్నర్ మాట్లాడుతూ.. ఈ నిధుల ప్రవాహం భారతదేశ స్థూల ఆర్థిక మౌలిక అంశాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని, తక్కువ వ్యవధిలోనే విదేశీ మూలధనాన్ని ఆకర్షించే సామర్థ్యాన్ని చాటిచెబుతుందని అన్నారు. పెరుగుతున్న వృద్ధి మధ్య కరెన్సీ చలామణి, ఫోరెక్స్ జోక్యం, బ్యాంకుల రిజర్వ్ అవసరాల ద్వారా కొంత మిగులు ద్రవ్యతను కాలక్రమేణా ఉపసంహరించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ముడిచమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, ద్రవ్యోల్బణ పరపతి విధాన కమిటీ, వచ్చే నెలలో జరిగే సమావేశంలో ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణ పరిస్థితులను పునఃపరిశీలిస్తుందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు.

**NSD**

----------------------------

**GOYAL- MALAYSIA MEET**

భారత కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూశ్ గోయల్ న్యూఢిల్లీలో మలేషియా పెట్టుబడులు, వాణిజ్య శాఖ మంత్రి దాతోక్ సెరి జోహారీ అబ్దుల్ ఘనీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారత్-మలేషియా ఆర్థిక భాగస్వామ్యాన్ని సమీక్షించినట్లు, రెండు దేశాల మధ్య ద్విపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను పెంచడం, మార్కెట్ సదుపాయాలను మెరుగుపరచడం వంటి పలు అంశాలపై చర్చించినట్లు పియూష్ గోయల్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. భారత్-మలేషియా ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మలేషియాతో కలసి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

**NSD**

----------------------------

**WORLD RECORD - STEEL SLAG ROAD**

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్‌లో 1.85 కిలోమీటర్ల పొడవైన ప్రపంచంలోనే అతిపెద్ద 'స్టీల్ స్లాగ్ రోడ్డు' నిర్మాణంతో భారత్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. న్యూఢిల్లీలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రదానోత్సవంలో సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ...ఉక్కు ఉత్పత్తిలో ఉపఉత్పత్తిగా వచ్చే స్లాగ్‌ను రోడ్డు నిర్మాణానికి ఉపయోగించే స్వదేశీ సాంకేతికతకు ఇది నిదర్శనమని చెప్పారు.

ఈ సాంకేతికత ద్వారా రోడ్డు నిర్మాణ వ్యయం దాదాపు 40 శాతం తగ్గుతుందని, సాంప్రదాయ రోడ్ల కంటే నాలుగు రెట్లు మన్నికను ఇస్తుందని తెలిపారు. CSIR-సెంట్రల్ రోడ్ రీసెర్చ్

ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో దీనిని అభివృద్ధి చేసిందని తెలిపారు. పర్యావరణ వ్యర్థాల నుంచి సంపదను సృష్టించే ప్రభుత్వ ప్రాధాన్యతలకు ఇది అద్దం పడుతోందని, దాదాపు 15 ఏళ్ల వరకు రిపేర్లు అవసరం ఉండవని ఆయన స్పష్టం చేశారు.

**NSD**

----------------------------

**MEGHWAL- CONVOCATION**

న్యూఢిల్లీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, ఈరోజు నిర్వహించిన కాన్వొకేషన్ వేడుకలలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 23 కేంద్రాలలో జరిగిన ఈ కార్యక్రమంలో, అర్హత సాధించిన కొత్త సీఏలకు ఆయన మెంబర్‌షిప్ సర్టిఫికేట్లను అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, వికసిత్ భారత్ విజన్ సాధనలో యువ చార్టర్డ్ అకౌంటెంట్ల నైపుణ్యం, నిబద్ధత అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**PM-JEWISH NEW YEAR**

యూదుల నూతన సంవత్సరం 'రోష్ హషానా' సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహుతో పాటు ఇజ్రాయెల్ ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూదు సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో శాంతి, ఆయురారోగ్యాలు, ప్రగతిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా సందేశాన్ని పంచుకున్నారు.

**NSD**

----------------------------

**PUNJAB- BATTLE SARAGARHI**

పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్లోని సారాగఢీ పోరాట స్మారక చిహ్నం వద్ద అమరవీరులైన సైనికులకు ఈరోజు ఘనంగా నివాళులర్పించారు. అమృత్‌సర్‌లోని సారాగఢీ గురుద్వారాలో 'అఖండ్ పాఠ్

సాహిబ్' భోగ్ నిర్వహించగా, ఫిరోజ్‌పూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పంజాబ్ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుదియాన్ అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు.

**NSD**

----------------------------

**CRICKET- IND-AFG T20I**

భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య టీ20 మ్యాచ్‌ల సిరీస్ రేపు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లూ ఇదే వేదికపై జరగనున్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన గత తొమ్మిది టీ20 మ్యాచ్‌లలో భారత్ ఎనిమిదింటిలో విజయం సాధించగా, ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనల్లో ఓటముల తర్వాత, ఈసారి జరిగే టీ20 లో తిరిగి పుంజుకోవాలని భారత జట్టు భావిస్తోంది.

**NSD**

----------------------------

**BALOCH-HUMAN RIGHTS**

బలూచిస్థాన్‌లో ప్రభుత్వం, సైన్యం చేపడుతున్న అణచివేత చర్యలను పాకిస్థాన్‌లోని మానవ హక్కుల సంస్థ, తీవ్రంగా నిరసించింది. మస్తుంగ్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలలో పౌరుల మృతదేహాలు లభించడం, ఉపాధినిచ్చే పండ్ల తోటలను ధ్వంసం చేయడం వంటి చర్యలు అక్కడి ప్రజల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని పేర్కొంది.

**NSD**

----------------------------

**HARYANA-MoU**

హర్యానా రాష్ట్రంలో సాంకేతిక విద్య ప్రమాణాలు, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు హర్యానా సాంకేతిక విద్యా శాఖ, ఐఐటీ రోపర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైని సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

**NSD**

----------------------------

**SINGHAL:SWATI EP-I**
**12.09.2026**
**PM BRICS ADDRESS**

Prime Minister Narendra Modi has proposed a BRICS Continuity and Implementation Mechanism to ensure that the grouping's institutional momentum is maintained despite the Chairship changing every year. In his opening remarks at today's session of the BRICS Summit 2026 which is underway at Bharat Mandapam in New Delhi, Mr Modi said the mechanism would enable follow-up of all initiatives and outcomes through the Troika.

The Prime Minister said BRICS countries will have to work on a new and ambitious agenda for the next 20 years. He said the process must begin with the grouping's own working system.

**(S/B: Narendra Modi)**

The Prime Minister also proposed to establish a Seafarers Emergency Support Network to connect the maritime authorities and diplomatic missions of relevant countries to facilitate assistance during difficult times. Mr Modi observed that seafarers make a massive contribution to global trade, yet they often find themselves lacking support during difficult times.

**(S/B: Narendra Modi)**

Mr Modi said the time has come to translate the unity and consensus among BRICS countries into concrete outcomes on the global stage. He stressed that BRICS members respect one another and move forward through consensus. He said the grouping is not working against anyone, but is moving forward with the approach of taking everyone along. The Prime Minister described this year's BRICS Summit as a historic milestone, noting that the grouping is celebrating its 20th anniversary this year. He said BRICS is at its coming-of-age moment and has established its distinct identity on the global stage over the past two decades. Mr Modi said India's Chairship of BRICS is based on a people-centric and humanity-first approach. He said Resilience, Innovation, Cooperation and Sustainability have been India's foremost priorities as Chair. Guided by these priorities, India has laid special emphasis on connecting BRICS cooperation directly with the common people. The Prime Minister noted that with this vision, more than 350 meetings were organised, and India had the privilege of welcoming delegations across nearly 30 cities in the country.

**(S/B: Narendra Modi)**

The Prime Minister noted that Global South stands in the front row of global crises but in the back row of decision-making. He emphasized

transforming this 'pyramid of privilege' into a 'platform of partnership.' In this context the Prime Minister proposed to jointly formulate 10 proposals for global governance reform, aiming to shape them into a BRICS reform roadmap by the time of the next Summit.

**(S/B: Narendra Modi)**

On the issue of reform in the United Nations Security Council (UNSC), the Prime Minister emphasized that reform of the UNSC can no longer be postponed and negotiations on this matter must be linked to a definite time frame and clear outcomes. He said, similarly, voting power, leadership positions, and policy priorities within financial institutions must align with today's economic realities. He mentioned that countries that drive global economic growth should also play an appropriate role in shaping global economic governance.

Earlier, Prime Minister Narendra Modi welcomed the leaders of BRICS Member countries during their arrivals at the Bharat Mandapam for the Summit.

**<><><>BRICS TEAM**

**SINGHAL:MEENU EP-I**
**12.09.2026**
**AP-HEALTH SECURITY**

Union Health Minister JP Nadda has stated that safeguarding public health is essential for national security. He was speaking after inaugurating ten Critical Care Blocks and twelve Integrated Public Health Laboratories in Andhra Pradesh today, in the presence of Chief Minister N. Chandrababu Naidu and State Health Minister Satya Kumar Yadav.

Mr. Nadda said the new facilities will strengthen the State’s ability to provide critical care and detect disease threats early. He said the COVID-19 pandemic highlighted the need for health infrastructure that can respond to emergencies without affecting routine healthcare services.

The Minister said the Pradhan Mantri Ayushman Bharat Health Infrastructure Mission was launched with this objective. Under the scheme, 631 Critical Care Blocks have been sanctioned across the country. In Andhra Pradesh, one thousand 271 crore 80 lakh rupees has been allocated for the five-year scheme period under four key components of Critical Care Blocks, Integrated Public Health Laboratories, Urban Ayushman Arogya Mandirs and Rural Ayushman Arogya Mandirs.

Mr. Nadda said 24 Critical Care Blocks have been sanctioned in

Andhra Pradesh at an estimated cost of about 606 crore rupees. He said more than one lakh 75 thousand Ayushman Arogya Mandirs have been established across the country to provide comprehensive primary healthcare closer to people's homes.

He highlighted the progress in screening for diabetes, hypertension and various cancers, along with the introduction of HPV vaccination. He also noted improvements in maternal and child health indicators, TB control and reduction in out-of-pocket healthcare expenditure.

The Minister praised Andhra Pradesh's Sanjeevani programme for providing testing for 41 health parameters closer to communities and expressed interest in exploring its replication at the national level.

**(Two Sound Bytes of Union Minister Attached)**

**Allu Murali, Vijayawada,MAIL, 1640HRS.**

**SINGHAL EP-I 12.09.2026**

**WORLD RECORD - STEEL SLAG ROAD**

India has set the Guinness World Record with World's Longest Steel Slag Road at Raigarh in Chhattisgarh. The 1.85-kilometre road marks a major scale-up of an indigenous technology that converts processed steel slag, a by-product of steel production, into aggregates for road construction. Speaking at the conferment ceremony of the Guinness World Record in New Delhi today, Science and Technology Minister Dr Jitendra Singh said that Steel Slag Road Technology can reduce road construction costs by around 40 per cent while delivering four times the strength of conventional roads. He said that this technology is being pursued by CSIR-Central Road Research Institute (CSIR-CRRI) New Delhi with private sector participation.

Dr Singh said that this initiative simultaneously lives up to more than one flagship priorities of this government emphasising on Waste to Wealth recycling options. He said that the technology can also substantially extend the maintenance cycle, with a re-look required only after about 15 years in suitable applications, making it a breakthrough with implications not only for road engineering but also for the overall infrastructure economy. The Minister called for the indigenous technology to move from one project to

many projects and from one State to many States, with its adoption extending beyond the Ministry of Road Transport and Highways to Railways, other Government departments, State Governments and private builders.

**SHIVANG/AMAN/1715 HRS**

**SINGHAL EP-I 12.09.2026**

**GOYAL- MALAYSIA MEET**

Commerce and Industry Minister Piyush Goyal today held a bilateral meeting with Malaysian Minister of Investment, Trade and Industry, Datuk Seri Johari Abdul Ghani in New Delhi. In a social media post, Mr Goyal said that during the meeting both sides reviewed the India-Malaysia economic partnership and discussed ways to boost two-way trade and investment, improve market access, and strengthen supply chain linkages in areas of complementary strengths. He said that India remains committed to working closely with Malaysia, bilaterally and within the India-ASEAN framework, to unlock the full potential of trade and economic relationship.

**<><>SAUMYA/AMAN/1805 HRS**

**SINGHAL EP-II 12-09-26**

**CRICKET- IND-AFG T20I**

In cricket, India will begin their three-match T20I series against Afghanistan at Arun Jaitley Stadium in Delhi tomorrow. All three matches are scheduled at the same venue.

India have won eight of their nine T20Is against Afghanistan, with one match ending without a result. The Indian team will look to build momentum after defeats against Ireland and England in the new T20 cycle.

**JPG/IANS/1659HRS**

**SANJIO:HC DP-I 12.09.2026**

**HARYANA-MoU (Website)**

The Haryana Department of Technical Education has signed a Memorandum of Understanding (MoU) with the Indian Institute of Technology (IIT) Ropar. A government spokesperson stated that the MoU was signed in the presence of Chief Minister Nayab Singh Saini. The initiative aims to improve the quality and relevance of technical education in the state and enhance the employability of students. This collaboration will create better opportunities for employment, entrepreneurship, and skill development for the state's youth.

Under the agreement, IIT Ropar will provide technical guidance for the modernization of laboratories and the development of a Centre of Excellence. Additionally, it will assist in making necessary revisions to the technical education curriculum, promoting outcome-based education, and organizing faculty development programs, certificate courses, workshops, and educational exposure visits to enhance knowledge.

**Ashwini Kumar Sharma, Chandigarh, MAIL, 1401**

**SINGHAL EP-I 12.09.2026**

**PM-JEWISH NEW YEAR**

Prime Minister Narendra Modi has greeted the Israeli Prime Minister Benjamin Netanyahu, the people of Israel and the Jewish community across the globe on the Jewish New Year, Rosh Hashanah. In a social media post, Mr Modi expressed hope for a New Year filled with peace, good health, and continued progress for everyone.

**SAUMYA/AMAN/1442 HRS**

**SINGHAL EP-II 12.09.2026**

**BALOCH-HUMAN RIGHTS**

A human rights body in Pakistan has accused authorities of pursuing a systematic campaign of militarisation and repression in Balochistan, where violence and displacement have become part of civilians’ everyday

lives. he rights body said that the discovery of mutilated bodies of Baloch civilians abandoned along roadsides reflects the brutality and inhumanity of the violence. Expressing grave concern over the deteriorating situation in Balochistan’s Mastung district, the rights body said that orchards which provide livelihoods to thousands of people in the region now face destruction under what it described as a state policy, threatening both land and livelihoods. It said such incidents cannot be brushed aside as collateral damage, but must be seen as the human cost of a policy imposed on the people of Balochistan by Pakistani authorities.

**BISHAL/IANS/1555**

**SINGHAL:SWATI** **EP-I**

**12.09.2026**

**PUNJAB- BATTLE SARAGARHI**

In Punjab, on the occasion of Saragarhi day today, tributes were paid to the martyrs of Battle of Saragarhi at its memorial in Ferozepur. In Amritsar, Bhog of Akhand Path Sahib was performed at Saragarhi Gurdwara in the memory of 21 British-Indian Sikh soldiers. They gave their supreme sacrifice while fighting with 10 thousand Afghan tribals to defend the Saragarhi Fort in Waziristan on September 12th, 1897.

A state level programme was organised at Ferozepur in which family members of the martyrs, army officers and a large number of people paid tributes to the brave soldiers. State Minister Gurmeet Singh Khudiyan honoured their family members on the occasion. The Battle of Saragarhi is an unprecedented battles in world military history. It was on this day, 129 years ago when 21 brave Sikh soldiers under the leadership of Havaldar Ishar Singh of Sikh Regiment fought to their last breath against the Afghani tribesmen in Samana village of Khyber Pakhtunkhwa presently in Pakistan. They killed hundreds of attacking tribesmen and foiled their attempts to capture the Saragarhi Fort. They were honored with the highest Indian military bravery award of those days, the Indian Order of Merit. The award is presently equated to Paramvir Chakra.

**<><><>RAJESH BALI/JALANDHAR/MAIL/1548**

**SANJIO** **DP-I**

**12.09.2026**

**MEGHWAL- CONVOCATION**

Union Law and Justice Minister Arjun Ram Meghwal today attended the convocation ceremony organised by the Institute of Chartered Accountants of India (ICAI) in New Delhi. The ceremony was organised at 23 centres across the country. In the ceremony Mr Meghwal presented membership certificates to newly qualified Chartered Accountants. In a social media post, Mr Meghwal said that he also held discussions on the vision of a Viksit Bharat, India’s rapidly growing economy and the significant role of Chartered Accountants in the country’s economic development.

The Minister said that under the leadership of Prime Minister Narendra Modi, India is continuously achieving new milestones of progress and development. He emphasised that the expertise, commitment and contribution of young Chartered Accountants will play an important role in further accelerating the country’s development journey and building a stronger and more prosperous Viksit Bharat.

**<<<>>> SAKLEN/1359**

**SINGHAL:MEENU EP-I 12.09.2026**

**KAZAKH PREZ ARRIVAL**

President of Kazakhstan and chair of Eurasian Economic Union, Kassym-Jomart Tokayev arrived in New Delhi this afternoon to attend the BRICS Summit. He was received by Minister of State for Education, Sukanta Majumdar at the airport. India and Kazakhstan share a robust strategic partnership anchored in strong cultural and people-to-people ties.<>

**BRICS TEAM/1724 HRS**